తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
26 మార్చి 2025
పేజీలు : 8
Follow :



జోనల్ స్థాయి స్మార్ట్ కిడ్స్ జి.కె ఒలంపియాడ్లో ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు, అత్యధిక పతకాలు

వార్తా మెయిన్ పేజీలో



వార్తా లోపలి పేజీలో

## జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

గంజాయి నియంత్రణ పై పటిష్టమైన

# నిఘా ఉంచాలి

- చట్టబద్దంగా మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుంది..
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా..



వార్తా మెయిన్ పేజీలో

మున్సిపల్ ఆదాయం పెంచుకొని

# పట్టణాభివృద్ధికి కృషి చేయాలి ..

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..
- 100% పన్నుల వసూలుకు ప్రత్యేక కార్యాచరణ..
- వాస్తవిక బడ్జెట్ లను రూపొందించి వాటి అమలుకు కృషి చేయాలి..
- ఆదాయం పెంచుకునేలా పట్టణాలలో పన్నుల రీ-అసిస్మెంట్ చేయాలి..




తాండూర్ సొసైటీ తప్పిదం వల్లే అందరికీ


# రుణమాఫీ కాలేదని రైతులు ఆగ్రహం

అన్ని ఖర్చులు పోను 59 లక్షల 83 వేల,, రూపాయలు నిలువ

వార్తా మెయిన్ పేజీలో



# ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి : కలెక్టర్



వార్తా లోపలి పేజీలో

# ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి

## క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు!



వార్తా మెయిన్ పేజీలో

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి



వార్తా లోపలి పేజీలో




వార్తా లోపలి పేజీలో



# అట్టహాసంగా ఆల్ఫోర్స్ లో సమ్మోహనం

**- విద్యా వ్యవస్థలో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తాం**

**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**




**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :** భవిష్యత్తులో విద్యావ్యవస్థలో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో సోమవారం సమ్మోహనం పేరిట నిర్వహించిన వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా, అట్టహాసంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో ఉచిత కోచింగ్, ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.విద్యా వ్యవస్థ లో సమూల మార్పులు తీసుకొస్తూ భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని అన్నారు పోటీ ఏదైనా ఆల్ఫోర్స్ విద్యార్థులే అన్ని రంగాల్లో, ముందుంటున్నారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థిని విద్యార్థుల పట్ల శ్రద్ధ కనబరచాలని, అప్పుడే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుతారని అన్నారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలు విద్యార్థుల చదువు విషయంలో ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేయబోమని, మంచి ఉన్నతమైన ఉద్యోగాలలో ఉండే విధంగా వారిని దిద్దుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థులు పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. వివిధ రంగాల్లో పథకాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం కార్పొరేట్ ఒక దీటుగా విద్యనందిస్తున్న ఆల్ఫోర్స్ విద్య సంస్థలను ప్రత్యేకంగా అభినందించారు, మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యావేత్తలు మార్పులు తీసుకురావడం ఇప్పుడు ముందుంటుందని అందుకే తెలంగాణ ప్రాంతంలోనే ఒక పెద్ద సంస్థగా ఎదిగిందన్నారు. జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నరేందర్ రెడ్డి కి సూచించారు. ఆల్ ఫోర్స్ విద్యార్థిని విద్యార్థులు చదువులో కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలు బాసటగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ముందు చూపుతో విద్యార్థుల భవిష్యత్తు కీర్తిద్దడమే కాకుండా, మంచి ఉన్నత స్థానంలో ఉంచేందుకు తీర్చి దిద్దుతున్నారని తెలిపారు. నరేందర్ రెడ్డి చిన్న స్థాయి నుండి నేడు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను స్థాపించి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, ఆల్ ఫోర్స్ విద్యా సంస్థలు అంటేనే పోటీ పరీక్షలలో ముందుంటారు అన్న అర్థం వచ్చే విధంగా విద్యాభ్యాసం కొనసాగుతుందని పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి కి మా యొక్క పూర్తి సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ వైస్ చైర్పర్సన్ బిరుదు సమతా కృష్ణ, కందుకూరి ప్రకాష్ రావు, చిలుక సతీష్, ప్రిన్సిపాల్తో పాటు అధ్యాపకు బృందం,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఆశాల నిరసన

ఎల్లారెడ్డిపేట, మార్చి 25,(జనంసాక్షి) : హైదరాబాద్లో శాంతియూతంగా ఆశాలు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతుండగా ప్రభుత్వం ఆశాలపై జూలుము ప్రదర్శించి ఇద్దరు ఆశాలను ఆసుపత్రిపాలు చేసినందుకు మంగళవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ఇవ్వాలని అసెంబ్లీ ముట్టడికి సోమవారం బయలుదేరే సమయంలో పోలీసులు అన్ని మండలాల ఆశావర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. అక్కడికి చేరుకన్న ఆశావర్కర్లను ప్రభుత్వం కట్టడి చేసి ఇబ్బందులకు గురిచేయగా ఇద్దరు ఆశా వర్కర్లు తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చావు బ్రతుకుల మధ్య ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశావర్కర్లపై జూలుము ప్రదర్శించినందుకు నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు రాణి, గీత, శోభ, స్రవంతి, సునంద, స్వప్న, లత, సరిత, సునితలు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ను సన్మానించిన మైనార్టీ నాయకులు



ఎల్లారెడ్డిపేట, మార్చి 25, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలానికి నూతన తహశీల్దార్గా డి. సుజాత బాధ్యతలు స్వీకరించగా మంగళవారం మైనార్టీ నాయకులు తహశీల్దార్ను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాష, మండల కోఆప్షన్ సభ్యులు జబ్బార్, ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ హైమద్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా చాత్రాజ్ రమేష్ నియామకం

**- సీనియర్ నేతకు దక్కిన పదవి**



**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :** మండలంలోని కొదురుపాక గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నేత ఛాత్రాజ్ రమేష్ ను ఓ బి సి బిజెపి జిల్లా అధ్యక్షునిగా నియామకం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా చాతరాజు రమేష్ బిజెపి అభిమానిగా కార్యకర్త నుండి బిజెపిలో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి శిష్యునిగా చాత్రాజు రమేష్ కు పేరు ఉంది. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాత్రాజ్ రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓ బి సి జిల్లా అధ్యక్షునిగా నియామకం చేసినందుకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి మాజీ ఎమ్మెల్యే ముద్దుల రామకృష్ణారెడ్డికి బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. చాత్రాజు రమేష్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## సైబర్నేరాలు, బెట్టింగ్యాప్స్తో నష్టాలపై

# ప్రజల్లో అవగాహన కల్పించాలి

**- ఎస్పీ మహేష్ బి గితే**

**కోనరావుపేట(జనంసాక్షి):** సైబర్ నేరాలు, ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ వలన జరిగే అనర్ధాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని రాజన్నసిరిసిల్లా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. మంగళవారం ఆయన కొనరావుపేట పోలీస్ స్టేషన్ను సందర్శించి స్టేషన్ పరిసరాలు,స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు పరిశీలించి, పెండింగ్ కేసులపై అరా తీసి త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూస్టేషన్ పరిధిలోని రౌడి,హిస్టరీ షీటర్స్ పై నిఘా ఉంచి తరచు తనిఖీ చేయాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందిస్తూ ,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకొని,బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు,సిబ్బంది పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ,హిస్టరీ షీటర్స్ లను అనుమానంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచుతూ తనిఖీ చేయాలని,విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు,యువతకు సైబర్ నెరలపై, అక్రమ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ వలన కలుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, ట్రైని ఎస్.ఐ రాహుల్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు బెంచీలు మంజూరు

**- బీజేపీ మండల ఉపాధ్యక్షులు దానే తిరుపతి**



**వేములవాడ, మార్చి 25 (జనంసాక్షి):** కేంద్రమంత్రి బండి సంజయ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, ప్రాథమిక పాఠశాలకు డ్యూయేల్ డెస్క్ బెంచీలు మంజూరు చేశారని బిజెపి మండల ఉపాధ్యక్షుడు దానే తిరుపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ గత సంవత్సరం నిర్వహించిన ప్రజాహిత యాత్రలో భాగంగా వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపేట గ్రామంలో పర్యటించినప్పుడు ప్రాథమిక పాఠశాలను సందర్శించి నేలపై కూర్చున్న చిన్నారులను చూసి తక్షణమే వారికి బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ప్రాథమిక పాఠశాలకు సుమారు 75 డ్యూయల్ డెస్క్ బెంచీలను ఏర్పాటు కొరకై ఎంపీ నిధులను మంజూరు చేసినందుకు, కృషి చేసిన వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాపరామకృష్ణ ,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి కి అచ్చన్నపేట గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన దానే తిరుపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఓసీపీ-3 ప్రాజెక్టు ఫిట్ సెక్రటరీగా కొంగర



యైటింక్లయిన్ కాలనీ మార్చి 25 (జనంసాక్షి) : సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టు ఫిట్ సెక్రటరీగా కొంగర రవీందర్‌ను నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఐఎన్‌టీయూసీ సెక్రటరీజనరల్, తెలంగాణ మినిమం వేజెస్ బోర్డు అడ్వయిజరీ చైర్మన్ బీ. జనక్ ప్రసాద్ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఐఎన్‌టీయూసీ జాతీయ రాష్ట్ర అధ్యక్షుడు సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్, డివిజన్ ఉపాధ్యాక్షుడు బీ. శంకర్‌నాయక్, నర్సింహారెడ్డి, పోగుల ధర్మపురి, అక్రమ్‌ఖాన్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి ఓసీపీ-3 ప్రాజెక్టులోని సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. ఏలాంటి సమస్యనైనా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కార్మిక వర్గానికి న్యాయం చేస్తానని తెలిపారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రదీప్ కుమార్ గౌడ్



పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) : బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా అమర్ గాని ప్రదీప్ కుమార్ జూలపల్లి మండలానికి చెందిన బిజెపి సీనియర్ యువ నాయకుడు,అమరగాని ప్రదీప్ కుమార్ భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ప్రకటించారు. ప్రదీప్ కుమార్ గౌడ్ విద్యార్థి దశ నుండే బిజెపిలో చురుకుగా పనిచేస్తూ మండల ప్రజల కొరకు సేవ చేస్తూ ఎన్నో పోరాటాలు చేసిన యువ నాయకుడిగా, ఎంపీ ఎంపీ ఎన్నికలలో కేంద్రమంత్రి బండి సంజయ్ గెలుపు కొరకు వివిధ మండలాలలో ప్రచారం చేసి పార్టీ కొరకు అహర్నిశలు కృషి చేస్తూ, వివిధ పదవిలో కొనసాగి, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులవడం సంతోషంగా ఉంది అన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

### కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న వ్యక్తిపై కేసు నమోదు



పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) : కోర్టు కు హాజరుకాకుండా తప్పించుకుంటూ తిరుగుతున్న చంద్రగిరి రమేష్, అనే వ్యక్తి అంబేద్కర్ కాలనీ, పెద్దపల్లి కి చెందిన అతని పై పెద్దపల్లి జుడీషియల్ మెజిస్ట్రేట్ నాన్ బెయిల్ వారెంట్ జారీ చేయగా దానిపై పెద్దపల్లి ఎస్ ఐ జె లక్ష్మణరావు అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.

# సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

**ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బీ. జనక్ ప్రసాద్**

**ఆర్జీ-2 ఏరియా నూతన బ్రాంచి కమిటీ వెల్లడి**



మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

యైటింక్లయిన్ కాలనీ మార్చి 25 (జనంసాక్షి) : సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరినట్లు ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ మినిమంవేజెస్ బోర్డు అడ్వయిజరీ చైర్మన్ బీ. జనక్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆర్జీ-2 యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నూతన బ్రాంచి కమిటీని ప్రకటించి మాట్లాడారు. సింగరేణిలో కొత్త గనులు రాకుంటే సింగరేణి భవిష్యత్ అంధకారంగా మారుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, వేలాది కుటుంబాల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశముందన్నారు. సింగరేణి బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా అడ్డుకోవడమే కాకుండా, బినామీలకు బొగ్గు గనులు అప్పగించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ ఎమ్ఎమ్‌డీఆర్ చట్టాన్ని తీసుకవచ్చారని గుర్తు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో బీఆర్ఎస్ పెద్ద మీటింగు పెట్టి అందులో నూతన బొగ్గు గనులను, మారుపేర్లు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పారని కానీ అవేమి అమలు చేయలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పలు సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. గతంలో నైని బ్లాక్‌ను ఏర్పాటు చేయగా అప్పుడున్న ప్రభుత్వ హాయంలో ఏలాంటి బొగ్గు తీయలేదని, అదే కాంగ్రెస్ ప్రభుత్వంరాగానే అక్కడి ప్రభుత్వ అధికారులతో, సీఎం మాట్లాడి సింగరేణి సంస్థ ద్వారా ఓబీతోపాటు బొగ్గును తీసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్‌పై తగ్గించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడడం జరిగిందన్నారు. ఇటీవల కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇప్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. ఈ నూతన బ్రాంచి కమిటీలో అడ్వయిజర్‌గా ఎన్. రమేష్, బీ. బాబు, ఉపాధ్యక్షుడిగా బదావత్ శంకర్‌నాయక్, బ్రాంచి సెక్రటరీలుగా ఎల్లబోయిన మల్లికార్జున్, ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య బర్ల రవీందర్, చిలుముల అవినాష్, బీ. ప్రయస్ కుమార్, కోశాధికారిగా దేవరనేని గోపాల్‌రావు, అసిస్టెంట్ సెక్రటరీలుగా వాసాల అశోక్, ఆరే శ్రీనివాస్, వెల్డి ఆనంతరాములు, చల్లా అశోక్ రెడ్డి, ప్రాజెక్టు ఫిట్ సెక్రటరీగా కొంగర రవీందర్, ఎస్అండ్‌డీ సెక్షన్ ఫిట్ సెక్రటరీ రవీందర్‌రెడ్డి, ఇతర కమిటీని ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు నరసింహ రెడ్డి, పోగుల ధర్మపురి, ఎం.డి అక్రమ, వికాస్ కుమార్, కొత్త సత్యనారాయణ రెడ్డి ఐరెడ్డి సంపత్ రెడ్డి, నవీన్, మల్లేష్, సదానందం, విజయ్‌మోహన్, వాసంశెట్టి మార్కొండయ తదితరులు పాల్గొన్నారు.

# మతి స్థిమితం లేని మహిళ కు భద్రత

- ఆశ్రమం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరిన సోషల్ వర్కర్‌బొబ్బిలి సత్యనారాయణ
- స్పందించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా సంక్షేమ అధికారి కి ఆదేశాలు జారీ చేశారు
- స్థానిక సఖి సెంటర్ సిబ్బంది వెంటనే స్పందించి మహిళకు సహాయ సహకారాలు అందించారు





పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) మతిస్థిమితం లేని మహిళ భద్రత గురించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందచేసిన మంథని వెంకటేశ్వర్లు, అయిత లక్ష్మీనరసయ్య, బొబ్బిలి సత్యనారాయణ ఇచ్చిన లేఖ మేరకు జిల్లా కలెక్టర్ ఎం బి గార్డెన్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న మతిస్థిమితం లేని మహిళ గురించి సమాచారం తెలుసుకుని ఆమెకు తగిన న్యాయం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావ్ కి ఆదేశాలు ఇవ్వగా.జిల్లా సంక్షేమ అధికారి సఖి కేంద్రం సిబ్బందికి సమాచారం ఇవ్వగా సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ధారవేణి స్వప్న మంగళవారం ఎంబి గార్డెన్ పక్కన ఉన్నటువంటి మతిస్థిమితం లేని మహిళ దగ్గరికి వెళ్లి ఆమె పరిస్థితి దయనీయంగా ఉండడం గమనించి సఖి సిబ్బంది సఖి కేంద్రం నిర్వాహకురాలు దారవేని స్వప్న, ఐటీ శ్రీనివాస్ , సెక్యూరిటీ సందీప్ ,మల్టి పర్పస్ వర్కర్ కవిత, మరియు ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, పెద్ద పల్లి పోలీస్ స్టేషన్ ఉమెన్ కానిస్టేబుల్ సుజాత ,శ్రీలతలు మరియు సేవాభావం కలిగిన పరమేశ్ ఇంకా చుట్టుపక్కల వాళ్ల సహకారంతో సఖి సిబ్బంది ఆమెకు స్నానం చేపించి, కొత్త దుస్తులు వేసి, టిఫిన్ చేయించి ఆమె ను హైదరాబాదులో ఉన్న అమ్మానాన్న ఆశ్రమం కు పంపించడానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, పెద్దపల్లి సఖి కేంద్రం అత్యవసర వాహనంలో తీసుకు వెళ్లడం జరిగింది. మతిస్థిమితం లేని మహిళను చూసి చలించి ఆమెను అమ్మానాన్న ఆశ్రమానికి తీసుకు వెళ్ళడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సఖి సెంటర్ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు ఆశ్రమంలో ఆమెకు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు.

# హనుమాన్ మాల ధరించాడని విద్యార్థినిని బయటకు పంపారు

**-సెయింట్ ఆన్స్ పాఠశాలలో సిబ్బంది నిర్వాకం**

**-ఆందోళన చేపట్టిన బిజెపి నేతలు**

**- క్షమాపణలు చెప్పిన పాఠశాల హెడ్ మాస్టర్..**



పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) : హనుమాన్ మాల ధరించి పాఠశాలకు వచ్చిన విద్యార్థి పట్ల సిబ్బంది అనుచితంగా ప్రవర్తించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాకేంద్రంలో రంగంపల్లిలో గల సెయింట్ ఆన్స్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి హనుమాన్ దీక్ష ధారణ చేశాడు. యధావిధిగా పాఠశాలకు వచ్చిన విద్యార్థిని బట్టలు విప్పి స్కూల్ యూనిఫాములో రావాలని ఆగ్రహం వ్యక్తం చేసిన పాఠశాల సిబ్బంది, బాలుడిని రెండుగంటలపాటు క్లాసు బయట నిలబెట్టారని తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల వద్ద సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు.విషయం తెలుసుకున్న భారతీయజ జనతా పార్టీ నేతలు పాఠశాలకు చేరుకున్నారు. సిబ్బందితో మాట్లాడగా వారు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వకంగానే మాల ధారణ చేసిన విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్షలో ఉన్న బాలుడిపట్ల అవమానకరంగా ప్రవర్తించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా తాము చేసింది పొరపాటేనని మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటామని పాఠశాల హెడ్ మాస్టర్ క్షమాపణలు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పెద్దపల్లి సిఐ, ఎస్ఐ ఆందోళనకారులకు నచ్చజెప్పి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రవాణాశాఖ లైసెన్స్, ఆర్‌సిలు జారీ చేయడంలో

# అలసత్వం ఎందుకో?




**జగిత్యాల బ్యూరో, మేడిపల్లి మార్చి 26 (జనంసాక్షి)** రోడ్లపై వాహనాలు తిరగాలంటే డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి కార్డు తప్పనిసరి, జనవరి నెల నుంచి వాహనదారులకు ఆర్సి కార్డులు, చోదకులకు లైసెన్స్ కార్డులు తప్పనిసరి. కారణమేమిటని ఆరా తీస్తే కార్డుల సరఫరా లేకపోవడంతో ఆలస్యం అవుతున్నాయని చెబుతున్నారు. రాష్ట్రంలో ఒక్కో రవాణా శాఖ కార్యాలయంలో సగటున రోజుకు 300 కార్డుల పైన వాహనాలకు ఆర్సీలు, మరియు 300కు పైగా డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేస్తారని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇలా జారీ చేసిన వాటికి వారం రోజుల్లో కార్డులు ప్రింట్ చేసి వాహనదారుల ఇంటికి పోస్టులో పంపిస్తారు. వాహనాల ఆర్సీలు మరియు చోదగుల లైసెన్సులు ఒక్కో రోజు 500 పైన కూడా దాటవచ్చని చెబుతున్నారు. కొత్త వాహనాలు కాకుండా, రుణభారం తీరిన వాహనాలకు, క్రయవిక్రయాలు జరిగిన వాహనాలకు వచ్చే వాటికి ఆర్సి కొత్త కార్డులు రవాణా శాఖ జారీచేలవలసి ఉంటుంది. అంతులేని నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి వాహనదారులు ప్రింటింగ్ సమయంలో, ద్విచక్ర వాహనానికి 200 రూపాయలు నాలుగు చక్రాల వాహనాలకు 300 రూపాయల పైన ప్రింటింగుకు వసూలు చేస్తున్న రవాణా శాఖ సకాలంలో కార్డులు ఇవ్వకపోవడంతో ట్రాఫిక్ పోలీస్ తనిఖీల సమయంలో సామాన్యుడు, వందలు మరియు వేళల్లో జరిమానా చిందించవలసి వస్తున్నది. వివిధ వర్గాల ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం జనవరి 20 2025 నుండి కార్డుల సరఫరా నిలిచిపోయిందని తెలుస్తున్నది. ఫిబ్రవరి నెలలోనివి ప్రింటింగ్ జరుగుతున్నాయని తెలిసింది. అయితే అధికారులు మాత్రం మార్చి నెలలోవి డిస్పాచ్ కు వెళ్ళినావని చెబుతున్నారు. ఇందులో వాస్తవం ఏమిటో కానీ ఫిబ్రవరి నెలలోవి మరియు మార్చి మొదటి వారంలోవి ఇంతవరకు ఆమోదం పొందిన ఆర్సీలు, డ్రైవింగ్ లైసెన్సు కార్డులు ఇంతవరకు తమకు రాలేదని వాహనదారులు వాపోతున్నారు. ఆర్డీవో కార్యాలయం వద్ద పనిచేస్తున్న ఏజెంట్లను ఆరా తీస్తే కార్డులు వచ్చిన వెంటనే పంపిస్తామని చెబుతున్నారు. దీనిపై వెంటనే ఉన్న అధికారులు స్పందించి తమకు ట్రాఫిక్ పోలీసుల చాలానా నుంచి తప్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## కిలాడి లేడి ఈ మాయలేడి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 25 (జనంసాక్షి)**
ఈ ఫోటోలో ఉన్న మహిళ కడప జిల్లా ప్రాంతంలో సంచరిస్తూ ఉంది. ఈమె టార్గెట్ ఫోన్ పే ఉన్నవాళ్లు గూగుల్ పే ఉన్నవాళ్లు మాత్రమే. వారి వద్దకు ఈ మహిళ ఒక చిన్న బాబుతో వచ్చి అన్నా మా బాబుకి బాగాలేదు హాస్పిటల్ కి వెళ్ళాలి మాకు తెలిసిన వాళ్లు హైదరాబాదు లో ఉన్నారు మా బాబుని హాస్పిటల్లో చూపించుకోవడానికి డబ్బులు పంపిస్తారు మీ దగ్గర ఫోన్ పే కానీ గూగుల్ పే ఉంటేమా వారు డబ్బులు వేస్తారు నాకు నగదు ఇవ్వండి అని చెప్పి బతిమాలుతుంది. వీలైతే మీ రెండు కాళ్లు కూడా పట్టుకుంటుంది. ఏడుస్తుంది మీరు డబ్బులు ఇచ్చిన తర్వాత నే అసలు కథ మొదలవుతుంది. హైదరాబాదులో ఉన్న ఈమె బంధువులు వారి యొక్క టార్గెట్ ఫోన్ పే సీక్రెట్ లాక్ తెలుసుకోవడం తర్వాత మొబైల్ దొంగతనం మరియు వారి ఫోన్ పే ద్వారా నగదు వారికి సంబంధించిన ఫోన్ పే కి వెంటనే పంపించి హ్యాకింగ్ చేయడం. ఇక్కడ మహిళ కు ఫోన్ పే ద్వారా నగదు ఇచ్చిన వ్యక్తి యొక్క ఫోన్ ఫే హ్యాకింగ్ గురి కావడం ఫోన్ పే లో ఉన్నటువంటి నగదు దోచుకోవడం కడప జిల్లా ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు చాలా వరకు చోటు చేసుకున్నాయి ఇప్పటివరకు ఈ మహిళ మోసం చేసిన వ్యక్తుల యొక్క సంఖ్య 70 వరకు బాధితులు ఉన్నారు. అలాగే ట్రాన్స్ఫర్ చేసిన వ్యక్తి ట్రాన్స్ఫర్ చేయించుకున్న వ్యక్తి ఇద్దరి అకౌంట్స్ బ్లాక్ అవ్వడం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు బాధితుల అకౌంట్ ద్వారా 25 లక్షల వరకు చోరీ చేసినట్లు సమాచారం. ఈ మహిళ ఆచూకీ తెలిపిన వారికి తగిన పారిదోషకం ఇవ్వబడును. ఫోన్ నెంబర్ 9381504709 సమాచారం తెలపగలరు.



# రాములోరి కల్యాణనికి అన్ని ఏర్పాట్లు చేయాలి..

## ఆర్డిఓ.రాజేశ్వర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 25 (జనంసాక్షి)**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకూడదని వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ అన్నారు. మంగళవారం ఆలయ అధికారులతో, వివిధ శాఖల అధికారులతో చైర్మన్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈనెల 30 నుండి ఏప్రిల్ 6 వరకు శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలు రాజన్న ఆలయంలో ఘనంగా జరుగుతాయన్నారు. శ్రీరామనవమి రోజు జరుగనున్న కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. స్వామివారి కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మహాశివరాత్రి జాతర ఏ విధంగానైతే అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేశారో, అదేవిధంగా శ్రీరామనవమి రోజున కల్యాణ మహోత్సవం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ఆర్డీవో వివిధ శాఖల అధికారులను కోరారు. అనంతరం ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ రామనవమికి వచ్చే భక్తులకు క్యూలైన్లో మంచినీటి సరఫరా ఏర్పాటు, పారిశుద్ధ్యపు పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు చేస్తామన్నారు. వేసవికాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ వారిని కోరారు. అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అరటి పండ్లు మరియు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆలయ ఈవో తెలిపారు.

# దరఖాస్తు ఆహ్వానం

**ముత్తారం మార్చి 25(జనంసాక్షి)**
సబ్-మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మేకనైజేషన్(%యాహీయావీ%) ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం రోజున ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ క్రింద సబ్సిడీ లో చేతిపంపులు, బ్యాటరీ స్ప్రేయర్,పవర్ నాప్సాక్స్ స్ప్రేయర్ ,(డిస్క్ హారో/ కల్టివేటర్/ %వీదీ%ప్లవ్/ కేజీ వీల్స్,రోటోపడ్లర్) సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ ,రోటవేటర్, పవర్ విడర్ అందుబాటులో ఉన్నాయి అన్నారు. ఆసక్తి కలిగిన మహిళా రైతులు మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవలన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా నవోదయలో విద్యార్థి తాను శ్రీ సీట్




కథలాపూర్, మార్చి 25,(జనంసాక్షి ): కథలాపూర్ మండలంలోని ఎం పి యు పి ఎస్ పోసానిపేట్ పాఠశాల నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నవోదయ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో గుండేటి రవికుమార్ ప్రధానోపాధ్యాయుడు కూతురు తనుశ్రీ సీటు సాధించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తనుశ్రీ అభినందించారు.

## జిల్లా కార్యవర్గంలో బిజెపి సీనియర్ నేతలకు చోటు

**- జిల్లా ప్రధాన కార్యదర్శిగా కడారి అశోక్ రావు. జిల్లా కార్యదర్శిగా సౌదరి మహేందర్ యాదవ్ నియామకం**

సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) : బిజెపి సీనియర్ నేతలకు ఎట్టకేలకు జిల్లా కార్యవర్గంలో చోటు దక్కింది. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నేత కడారి అశోక్ రావు ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి నియామక పత్రం అందజేశారు. అంతేకాకుండా మరో సీనియర్ బిజెపి నేత సౌధరి మహేందర్ యాదవ్ ను జిల్లా కార్యదర్శిగా నియామకం చేసినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఓసి సామాజిక వర్గం నుండి కడారి అశోక్ రావుకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం రాగా, బీసీ సామాజిక వర్గం నుండి సౌదరి మహేందర్ యాదవ్ కు జిల్లా కార్యదర్శిగా అవకాశం దక్కింది. పదవుల పంపకంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో పాటు గుజ్జుల రామకృష్ణారెడ్డి కర్రే సంజీవరెడ్డి మార్కు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీకి సుశిక్షితులైన కార్యకర్త నుండి మొదలుకొని నేటి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేసిన మాకు జిల్లా కార్యవర్గంలో నమ్మకంతో పదవులను అప్పజెప్పినందుకుగాను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డికి, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా పరిషత్ సభ్యులు గాని ఎంపీటీసీ, కౌన్సిలర్ల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. కడారి అశోక్ రావు, మహేందర్ యాదవ్ లకు జిల్లాలో చోటు లభించడంతో పలువురు వర్షం వ్యక్తం చేస్తున్నారు.





## నేడు గాంధారి తై బజార్ వేలం

**గాంధారి, మార్చి 25 (జనం సాక్షి)**
మండలం కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధిలోని తైబజార్ వేలం బుధవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.1 లక్ష డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని అన్నారు.

## కామారెడ్డి రైల్వే స్టేషన్ కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 25 (జనం సాక్షి)**
రోటరీ క్లబ్ కామారెడ్డి చేత రైల్వే స్టేషన్ కామారెడ్డికి ఉచిత వీల్ చైర్ ను దాత రొటేరియన్ సుభాష్ చంద్ జైన్ బోహర ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ కామారెడ్డి రైల్వే స్టేషన్ లోని వృద్ధ, వికలాంగ ప్రయాణికుల సౌకర్యార్థం కొరకై దాత సుభాష్ చంద్ జైన్ గారు దాదాపు 10,000/-రూపాయల విలువగల వీల్ చైర్ ను ఉచితంగా అందించడం సంతోషకరమని రోటరీ క్లబ్ అనేక ప్రజాసేవ కార్యక్రమాలు,సామాజిక కార్యక్రమ సేవలందిస్తుందని, విద్యా, వైద్య మొదలైన అనేక రంగాల్లో రోటరీ క్లబ్ తమ వంతు సేవలు అందించడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో రొటీరియన్స్ అసిస్టెంట్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్. ఎం. జైపాల్ రెడ్డి, ధనంజయ, శ్రీశైలం, డాక్టర్ బాలరాజ్, సుధాకర్ రావు, నాగభూషణం, చంద్రశేఖర్ గారు కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారికి సబ్బని కృష్ణ హరి, శంకర్, రైల్వే స్టేషన్ మాస్టర్ వి. సత్యం, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.



# నలిమెల జూకంటిల సాహిత్య సదస్సు





**సిరిసిల్ల టౌన్, మార్చి 25 (జనంసాక్షి) :**పదాల అధ్యయనం నలిమెల భాస్కర్ ది, పరిసరాల అధ్యయనం జూకంటి జగన్నాథం దని డాక్టర్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ అన్నారు. సిరిసిల్ల అగ్రహారం డిగ్రీ కళాశాలలో భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో తెలుగు శాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం మానేరు రచయితల సంఘం సిరిసిల్ల సంయుక్త నిర్వహణలో ప్రముఖ కవులైన డాక్టర్ నలిమెల భాస్కర్, జూకంటి జగన్నాథంల సాహిత్య సమాలోచనలు భాగంగా జాతీయ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పదాల మూలాలను విడమరిచి చెప్పగల అధ్యయన శీలి నలిమెల భాస్కర్ అయితే ప్రపంచ దేశాల పరిణామాల గ్లోబలైజేషన్ గురించి జూకంటి జగన్నాథం గత 15 సంవత్సరాల క్రితమే రాశారని, అన్నారు. ఉదయం 11 గంటలకు ప్రిన్సిపాల్ టి. శంకర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ కల్వకుంట రామకృష్ణ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా కవి అన్నవరం దేవేందర్, టి వి నారాయణ, ఎం నారాయణ శర్మలు పాల్గొనగా నలిమెల భాస్కర్, జూకంటి సదస్సులో పాల్గొన్నారు. మొదటి సదస్సు కన్వీనర్ డాక్టర్ కటుకం శారద సదస్సు లక్ష్యాన్ని పరిచయం చేయగా మారసం వ్యవస్థాపకుడు డాక్టర్ పత్తిపాక మోహన్ కీలకోపన్యాసం చేశారు. సదస్సులో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లావణ్య, ఎలగొండ రవి, ఆడెపు లక్ష్మణ్ , జి శ్రీమతి మడూరి అనిత, సౌమ్య, వడ్డేపల్లి సంధ్య, బూర దేవానందం, అంకారపు రవిలు పాల్గొన్నారు,

**సత్కారం :** ఈ సదస్సులో భాగంగా డాక్టర్ నలిమెల జూకంటి దంపతులను గజమాలలతో సత్కరించారు ఆవిష్

**ఆవిష్కరణ :** యువకవి దూడం గణేష్ రచించిన మాయమైన మాయమైన మనిషి కవిత పుస్తకాన్ని ఆవిష్కరించారు.

సదస్సులో డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్, డాక్టర్ వెల్దండి శ్రీధర్, ఎం నారాయణ శర్మ, డాక్టర్ మట్ట సంపత్ కుమార్ రెడ్డి, డాక్టర్ మారోజు దేవేంద్ర, బూర్ల వెంకటేశ్వర్లు, శైలజ, ఎర్రోజు వెంకటేశ్వర్లు, బుర్ర చంద్రశేఖర్, వడ్డేపల్లి సంధ్య, ఆర్ మహేందర్ రెడ్డి, ఈశ్వరయ్యలు పత్ర సమర్పణ చేశారు. మానేరు రచయితల సంఘం కన్వీనర్లు డాక్టర్ రొండి అర్జున్, శ్రీమతి సబ్ మడూరి అనిత, కళాశాల ఉపన్యాసకులు, విద్యార్థిని విద్యార్థులు, కవులు,రచయితలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

- జిల్లా మండల కమిటీకి నియామక పత్రాలు అందజేత



**ఆర్మూర్, మార్చి 25 (జనంసాక్షి):** ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ, మండల కమిటీలను ఏర్పాటు చేసి పదవి బాధ్యతల నియామక పత్రాలను మంగళవారం అందజేశారు. అంకాపూర్‌లోని ఎల్లమ్మ గుడిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు ఎర్రం రాకేష్ సమక్షంలో ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా వేంపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శిగా బాగాయి శ్రీనివాస్, ఆర్మూరు మండల అధ్యక్షుడిగా గడ్డం ప్రవీణ్ గౌడ్, ఆర్మూర్ మండల మైనారిటీ అధ్యక్షుడిగా ఎండి మహబూబ్ లను నియమిస్తూ పార్టీ నుండి నియామక పత్రాలు అందుకున్నారు. జిల్లాల వ్యాప్తంగా,మున్సిపాలిటీల పరిధిలో, గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, రానున్న ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తామని జిల్లా ఉపాధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన అధ్యక్షురాలు అరుణ జ్యోతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ముదిరాజ్ సంఘం మెట్పల్లి మండల అధ్యక్షులుగా మారం పల్లె వెంకట రాములు





**రాయికల్, మార్చి 25 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్య కార్మికుల సంక్షేమ సంఘం టిఆర్ఎంఎస్ జగిత్యాల జిల్లా మెట్పల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా మరం పెల్లి వెంకట రాములు నియమితులయ్యారు. మెట్పల్లి మండల ప్రధాన కార్యదర్శిగా మరం పల్లి రాజేష్‌ని ఏయమిస్తూ టిఆర్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోచమ్మల వెంకటేష్ ముదిరాజ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శీలం సరస్వతి ముదిరాజ్ టిఆర్ఎం ఎస్ జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము ముదిరాజ్ నిర్ణయం తీసుకొని ఏకగ్రీవంగా నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని ముదిరాజులను ఐక్యం చేస్తూ, ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి, పురోగతికి, సంక్షేమానికి, సామాజిక ఆర్థిక, రాజకీయ, సంస్కృతిక రంగాల్లో పురోభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలోబాలల పరిరక్షణ మండల కమిటీ ఏర్పాటు



**జమ్మికుంట, మార్చి 25 (జనంసాక్షి):** జమ్మికుంట పట్టణంలోని మం డల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున ఎంపీడ ీవో భీమేష్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో మండల స్పెషల్ ఆఫీసర్ కిరణ్ ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరముల లోపు బాల బాలికల హక్కుల రక్షణ మెరుగైన సంరక్షణ కోసం బాలల న్యాయ చట్టం 2015ప్రకారం కేం ద్ర రాష్ట్రాలతో సంయుక్తంగా దేశమంతా సమగ్ర బాలల పరిరక్షణ పథకమును ప్రారంబి ంచ బడిందన్నారు.ఈ పథకము పరిధిలోకి వచ్చు బాలులు తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, ఇంటి నుండి పారిపోయి నిరాదరణకు గురవుతున్న పిల్లలు, బాల కార్మికులు, వీధి బాలలు, బాలబాలికల అక్రమ రవాణా , బిక్షగాల్లుగా మార్చడం కోసం అమ్మడం, తరలించడం లైంగిక వేధింపులకు గురవుతున్న బాలలు బాలికలు బాల్యవివాహాలు మత్తు పదార్థాలు మత్తు పానీయాలకు బాని సైన బాలలు మొదలగు బాలబాలికలందరూ ఈ పథకంలోకి వస్తారన్నారు.ఈ మండల కమిటీ సమావేశానికి ఎంపీడీవో భీమేష్, ఎంఈఓ, సిడిపిఓ హుజరాబాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ శిరీష, తిరుపతి,రమేష్ ఏపిఎం , మత పెద్దలు మండల సమైక్య అధ్యక్షురాలు, కేజీబీవీ ప్రిన్సిపాల్, మెడికల్ ఆఫీసర్ వావిలాల పీహెచ్‌సి, పోలీస్ సిబ్బంది మొదలగువారు హాజరయ్యారు.

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**నాగిరెడ్డిపేట్ మార్చి 25 (జనంసాక్షి) :**ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల ప్రజాఆదరణ పొందిన ప్రజా, యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ జన్మదిన వేడుకల సందర్భంగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని రామ్ ప్రతాప్ థియేటర్లో బిఆర్ఎస్ నాయకులు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఒకరినొకరు మిఠాయి తిని పించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవం తుని కోరుతున్నారు.నియోజకవర్గ ప్రజల అభివృద్ధి దేహంగా పనిచేస్తూ ప్రజల ఆదరణ ఎప్పు డు పొందుతూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మండల బిఆర్ఎస్ నాయకులు భగవంతున్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,ఎల్లారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ దుండిగల్ నర్సింలు,సీనియర్ నాయకులు మోతే శ్రీనివాస్, రాజిరెడ్డి,దుర్గారెడ్డి,సంతోష్ గౌడ్,ఫరీద్,ఆత్మకూరు బాబురావు, వంశీకృష్ణ గౌడ్, పరిశోధన్ రెడ్డి,లక్ష్మీకాంతం,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,హనుమంత్ రెడ్డి, కాంతారెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన పద్మశాలి సంఘం నాయకులు



**రుద్రంగి, మార్చి 25(జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పడాల శ్యామ్ కు ఆటో ఢీకొని యాక్సిడెంట్ కాగా తలకు తీవ్ర గాయాలు అవడంతో ఆయనను ఆస్పత్రిలో చేర్పించగా వైద్య ఖర్చుల నిమిత్తం మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘ నాయ కులు సభ్యులు అందరూ కలిసి 61 వేలు అం దజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ. పడాల శ్యామ్ తమ సంఘ సభ్యుడు అని కుటుంబ పరిస్థితి పేదరికంలో ఉండడంవల్ల వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసి మెరుగైన వైద్యానికి సహకరించాలని కోరారు. అలాగే ప్రభుత్వపరంగా ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బాసని ఓం ప్రకాష్, మంచే రమేష్, స్వర్గం పరంధాం, పిల్ల మారపు ప్రవీణ్, మంచే శ్రీనివాస్, మంచే సత్యానంద్, పడాల రమణ, పడాల శంకరయ్య పాల్గొన్నారు.

## వరద రాజయ్య కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం




**ముస్తాబాద్ మార్చి 25 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన రైతు వరద రాజయ్య ఇటీవలే గుండె పోటుతో మృతి చెందాడు దినసరి కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. రాజయ్య హఠాన్మరణంతో భార్య పద్మ ఒంటరి అయ్యింది. బాధితులకు అండగా ఉండాలని సోషల్ మీడియాలో దాతలు ఆదుకోవాలని గజ్జల రాజు కోరగా పలువురుతో పాటు ఈరోజు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గార్ల చేతుల మీదుగా 10,000 వేయిల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, కొండం రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి, యూత్ నాయకుడు రంజాన్ నరేష్, దుబ్బాక రాజు, కొండల్ రెడ్డి, ఎద్దండి మహేందర్, అనమేని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై రోడెక్కిన ఆశా వర్కరు



**ముస్తాబాద్ మార్చి 25 (జనంసాక్షి):** ముస్తాబాద్ ప్రధాన కూడలిలో ప్రభుత్వాన్ని విధానాన్ని నిరసిస్తూ రాస్తారోకో చేస్తున్న ఆశా వర్కర్లు చేసిన కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్న ఆశా వర్కర్లపై ప్రభుత్వము కనికరము చూపడం లేదని ఆశా వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు బాదవేని మంజుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ అక్క పెల్లి దేవిక. జ్యోతి. లక్ష్మి. నిర్మల. లావణ్య కరుణ. మాధ వి. దేవలక్ష్మి,పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**ఆర్మూర్, మార్చి 25 (జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఏరియాలోని నిజాం సాగర్ కెనాల్ లో ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది. మృతిడి వయస్సు సుమారు 35 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండి,ఒంటిపై నలుపు రంగు ఆఫ్ హాండ్స్ టీషర్ట్,సిమెంట్ రంగు నైట్ ప్యాంటు ఉన్నాయి.ఈ గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం ఆచూకీ వివరాలు తెలిసినవారు ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ ఉలి - బడిషే ఉద్యమం



**కథలాపూర్, మార్చి -25,(జనంసాక్షి):**జగిత్యాల జిల్లా లోని ఉలి - బడిషే కార్యక్రమం నికి కథలాపూర్ మండలం లోని అన్ని గ్రామాల విశ్వబ్రమ్మాణ సంఘ సభ్యులు తారీలివెళ్లడం జరిగింది.ఉలి - బడిషే ఈ ఉద్యమ కార్యక్రమంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు రచమళ్ళ పున్నమాచార్యులు, రాష్ట్ర అధ్యక్షుడు శివ పెల్లి రాజేశం,ఈ కార్యక్రమ నిర్వహణ జిల్లా అధ్యక్షుడు చింతల రాజు ఆదువర్యంలో నిరువహించడం జరిగింది. అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ సమావేశంలో పలు జిల్లాల అధ్యక్షులు పాలొగొనడం జరిగింది. జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ విశ్వబ్రమ్మాణ లకు ఏ రాజకీయనాయకుడు ఏము చేసిండు అంటే ఏము లేదు అని తెలియజేశారు. విశ్వకర్మ లేనిదీ విశ్వమంబు లేదు అని తెలియజేశారు. విశ్వబ్రమ్మాణ కులాల వృత్తి వెనుకబడి పోయింది. పంచాకులావృత్తి చేసుకునే వారికీ ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు 50 సవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని. మరియు కర్ర పని చేసే వారికి ఫారెస్ట్ అధికారుల నుండి పని చేసే వర్క్ షాప్ వద్ద షరతులు లేకుండా చూడాలని తెలియజేశారు. విశ్వబ్రమ్మాణ పురోహితం చేస్తున్న వారిని దేవాలయంలలో పూజారులాగా నియమించాలి అని తెలియజేశారు. వృత్తి చేసుకునేవారికి ప్రభుత్వం తరఫున వచ్చే సబ్సిడీ స్కీములు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నుండి విశ్వబ్రాహ్మణ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

◆ సిఐ జి . వెంకటేశ్వర్లు




**చందుర్తి (జనంసాక్షి):** ఆన్లైన్ బెట్టింగ్‌లు చేసి డబ్బులు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడవద్దని సీఐజి . వెంకటేశ్వర్లు యువ తను కోరారు . మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశంలో ధనాధన్ ఆటగా పేరొందిన ఐపియల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యువత గెలుపు ఓటములు పై పందాలు కాయవద్దని అలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవలి కాలంలో తేలికగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువకులు ఆన్ లైన్ బెట్టింగు లు, క్రికెట్ బెట్టింగ్‌లు చేస్తూ నష్టపోయి వత్తిడికి గురై ఆత్మహత్య లకు పాల్పడుతూ తమ జీతాలను అర్థాంతరంగా చాలించడమే కాకుండా తల్లి దండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారని అన్నారు. ఐసీసీ నిర్వహించేది క్రికెట్ ఆటే కానీ బెట్టింగ్ తిమిం గలాలకు అది ఫక్తు వ్యాపారమని పెద్దచేప రూపంలో చిన్న చేపలను మింగే ఆటన్నారు. దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఐపియల్ సీజన్ నడుస్తున్న పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తన లో ఏదైనా మార్పులు కనబడితే తక్షణమే స్పందించాలన్నారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే పోలీసువారికి సమాచా రం ఇవ్వాలని ఆయన అన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీ విద్యార్థినులకు ఘనంగా వీడ్కోలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 25 (జనంసాక్షి) :** సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మద్నూర్ నందు డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు కోర్సు పూర్తి చేసుకుని కళాశాలను వీడుతున్న సందర్భంగా మంగళవారం ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థినిలు ఘనంగా వీడ్కోలు పలికారు.విద్యార్థులు కాలేజీతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. శోభారాణి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కళాశాలకు ఆస్తి లాంటి వారని, కళాశాల పేరును నిలబెట్టేవారని తెలిపారు విద్యార్థులు ప్రతికూలతలను అనుకూలతలుగా మలచుకొని లక్ష్యం దిశగా ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఆద్యంతం భావోద్వేగంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ సీ హెచ్.మీన, డా. డి.శ్రావణి,అధ్యాపకులు పాల్గొన్నారు.విద్యార్థులు నృత్యాలతో సందడి చేసారు.

## ధాన్యం కొనుగోళ్ళకు ఏర్పాట్లు పూర్తి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 25 (జనంసాక్షి) :** కలెక్టరేట్ కార్యాలయం నందు బుధవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో ధాన్యం సేకరణకు 446 కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు కొనుగోలు కేంద్రాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న యాసంగి సీజన్ లో 26 వేల ఎకరాల వరి పంట సాగు చేసినందున సుమారుగా 6.20 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు 5.63టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేశారు. అలాగే ప్రభుత్వ అధికారులు పూర్తి సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలనీ అయన కోరారు. ధాన్యం వచ్చిన ప్రాంతాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచనలు చేశారు. అదే విధంగా అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ప్రతి కేంద్రం లో రైతులకు త్రాగునీరు, ఓఅర్ ఎస్ ప్యాకేట్స్, ఎండ తీవ్రతకు తగిన టెంట్లు ఏర్పాట్లు చేసుకోవాలని సరిపడా తేమ యంత్రాలు, ప్యాడి క్లినర్స్ అందజేయాలని కోరారు. జిల్లాకు కేటాయించిన ప్యాడి క్లినర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని అలాగే గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యానికి క్వింటాలు కు కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి గాను రూ.2,320/-, కామన్ రకానికి రూ. 2,300/- మరియు సన్న రకం వడ్లకు చెల్లించాల్సిన 500/- బోనస్ కొరకు రైతులు తమ ధాన్యం వివరములను ట్యాబ్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని 24 గంటలలో వారి బ్యాంక్ ఖాతాలలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను పరిష్కరించాడానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 08468-220051 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారిణి రమ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ముందు ప్రధాన రహదారిపై బైఠాయించిన ఆశ వర్కర్లు



**గంభీరావుపేట మార్చి 25 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ప్రధాన రహదారి అయినటువంటి, కామారెడ్డి సిద్దిపేట, రహదారిపై తమ డిమాండ్లు నెరవేర్చాలని నిరసన వ్యక్తం చేశారు, ఆశా వర్కర్,భారతి మాట్లాడుతూ, తమకు జీతం పెంచాలని, ఆ కుటుంబం నుంచి ఒకరికి ఉద్యోగం కల్పించాలని, నిన్నటి రోజు నిరసన వ్యక్తం చేస్తామని వెళ్తుంటే, అక్రమ అరెస్టు చేశారని ఆరోపించారు. వీటికి భయపడేది ఏమీ లేదని మా డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు.తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆశ భారతి మాట్లాడుతూ. ప్రస్తుతం ఆశా వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం తక్కువ వేతనాన్ని ఇస్తుంది. దీంతో తమకు వేతనాన్ని కనీసం రూ.18, 000కి పెంచాలని ఈనెల 27వ తేదీ వరకు తమ సమస్యలన్నీ పరిష్కరించాలని, లేనియెడల సమ్మెకు దిగుతామనిడిమాండ్ చేస్తున్నారు. అలాగే, కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించినందుకు ఆర్థిక భరోసా కింద రూ.50 లక్షల బీమా సదుపాయం కల్పించాలని అని. ఇక, మృతి చెందిన ఆశా వర్కర్ల కుటుంబాలకు రూ. 20 లక్షల సహాయం, వారి కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం కల్పించాలని, విధుల్లో ఉండగా మరణించిన వారి కుటుం బాలకు మట్టి ఖర్చుల కోసం రూ.50 వేలు రూపాయలు అందించాలని పేర్కొంటున్నారు. ఉద్యోగ భద్రతతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలంటూ రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు ఈ కార్యక్రమంలోరాణి, శ్రీమతి, పద్మ, జ్యోతి, లత, అరుణ, దేవలక్ష్మి, స్వప్న, జ్యోతి, లహరి, రాజమల్లు గారి లతా, భూక్య పద్మ, సిరిగిరి విజయ, బొడ్డు రాజమణి, ఎడబోయిన రజిత, తోపాటు పలువురు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో ఆశా కార్యకర్తల నిరసన

**చిగురుమామిడి, మార్చి 25(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా చిగురుమామిడి



అంబేద్కర్ విగ్రహం వద్ద ఆశా కార్యకర్తల చలో హైదరాబాద్ సంబంధించిన ఆశాల అక్రమ అరెస్టులను ఖండిస్తూ, ఆశాల పైన పోలీసులు దౌర్జన్యాన్ని ఖండిస్తూ, చావు బ్రతుకుల్లో ఉన్న నారాయణపేట జిల్లా ఆశ వర్కర్ పోలీసులు దాడి చేయడం వల్ల జయమ్మ పై దాడిని ఖండిస్తూ ఈరోజు చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాల ఆశ వర్కర్లు మానవహారం చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆశ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిమారెళ్ళ శ్రీలత హాజరై మాట్లాడుతూ చలో హైదరాబాద్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆశాలపైన ఉక్కు పాదం మోపిందని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా కార్యకర్తలకు 18,000 వేల వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, 50 లక్షల ఇన్సూరెన్స్, అర్హులైన వారిని ఏఎన్ఎంగా ప్రమోషన్ ఇవ్వాలని, వెంటనే వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలని, లేకపోతే ఊరుకునేదే లేదని పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నాగెల్లి పద్మ, కార్యదర్శి బోయిన ప్రియాంక, అంజలి, సరోజన, కవిత, శ్వేత, సునీత, పూజ, సాహిదబేగం, అధిక సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవ వేడుకలు



**ముత్తారం, మార్చి 25(జనంసాక్షి) :**ముత్తారం మండలం లక్కారం గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో ద్వితీయ బ్రహ్మోత్సవ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో నాయకులు గ్రామస్తులతో కలసి స్వామి వారిని మూర్తమునకు అలంకరించి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మదాసీ రమేష్ ,దొంతరావెన రాజయ్య,వీరగోని సారయ్య,వీరగోని రాజేశం,అరె సంజీవ్, సాతిని బాలయ్య,అరె లక్ష్మయ్య,కాశీపేట మధునయ్య,నాగుల మల్యాల మల్లేశం,రామగిరి రాజబాబు,బర్ల రాజగట్టయ్య,బర్ల శ్రీనివాస్ , మదాసీ రాకేష్ ,గోపిషెట్టి వేణు, మదాసి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఈశ్వరి భాయి యూనివర్సిటీగా నామకరణం చేయండి




**ఆర్మూర్, మార్చి 25 (జనంసాక్షి):** తెలంగాణ యూనివర్సిటీ పేరును తెలంగాణ ఈశ్వరి భాయి యూనివర్సిటీగా నామకరణం చేయాలని మూల్ నివాసి మాల,అడ్వకేట్ గంట సదానందం,ఇత్వార్ పేట లింగన్న, డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అడ్వకేట్ మామిడి రాజేశ్వర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన వారిలో ఈశ్వరి బాయి ఒకరిని చెప్పారు. తెలంగాణ ప్రజా సమితిలో ముఖ్య నాయకులైన మదన్మోహన్, మర్రి చెన్నారెడ్డి, మూడో వ్యక్తి ఈశ్వరి భాయి అని అన్నారు. భవిష్యత్తు తరాల సమాజం బాగుపడాలంటే ఎస్సీ ఎస్టీ బీసీల అణగారిన వర్గాలకు చెందిన ఈశ్వరి బాయి పేరును యూనివర్సిటీలో చేర్చాలని కోరారు.లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేసి ప్రజల్లోకి ఈశ్వరి బాయి పేరును బలంగా వినిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పింజ సుదర్శన్, తదితరులు ఉన్నారు.

# బండి సంజయ్‌పై ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

**చిగురుమామిడి, మార్చి 25(జనంసాక్షి) :**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుపై నీచమైన, నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం ద్వారా కేంద్రమంత్రి బండి సంజయ్ తన అజ్ఞానం, అహంకారాన్ని బయట పెట్టుకున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆరోపిస్తూ చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీదర్ లో కేసీఆర్ కుటుంబం నకిలీ కరెన్సీ ప్రింటింగ్ ప్రెస్ నడుపుతున్న ఆయన అసంబద్ధ వాదన, నేరపూరిత కల్పన మాత్రమే అని వారు ఆరోపించారు. బండి సంజయ్ హెూం శాఖ సహాయ మంత్రిలా ప్రవర్తించడం లేదని విఫలమైన పాలన, వాగ్దానాలు కప్పి పుచ్చడం వాటిపై పెరుగుతున్న ఎదురు దెబ్బల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బిజెపి, కాంగ్రెస్ ఈ కుట్ర పన్నుతున్నట్లు స్పష్టం అవుతుంది అన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసి మాజీ ముఖ్యమంత్రి పరువు



తీయడం, జాతీయ సంస్థలను నిర్వీర్యం చేయడం రాజ్యాంగ పదవి గౌరవాన్ని ఉల్లంఘించడమే అవుతుంది కాబట్టి బండి సంజయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మండల నాయకులు మహంకాళి కొమురయ్య, మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, నాగేల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**గంభీరావుపేట మార్చి 25 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మంగళవారం రోజు కాంగ్రెస్ ఆధ్వర్యంలో, ముస్లింలకు పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా, ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్సై ఎల్ శ్రీకాంత్, మండల అధ్యక్షుడు హమీద్తోపాటు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, ఇస్తార్ విందులో పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్



**బోధన్, మార్చి 25 (జనంసాక్షి) :** బోధన్ మండలం జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సందర్శించారు. ఈ మేరకు విద్యార్థులకు సబ్ కలెక్టర్ నిర్వహించిన పరీక్షలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. విద్యార్థుల విద్యపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

## మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**మల్లాపూర్, మార్చి25 (జనంసాక్షి) :** మల్లాపూర్ శ్రీకృష్ణ యాదవ కమిటీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. వీరితోపాటు



మాజీ జెడ్పిటిసి శ్రీ నివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్,లింగస్వామి గౌడ్, శరత్ గౌడ్, కోడూరి బిక్షపతి నల్ల రాజే శ్వర్ మేకల సతీష్, తొట్ల భూమయ్య పలు వురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట మార్చి 25 (జనంసాక్షి):** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో 203000 పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజామ్ ,మాజీ సర్పంచ్ అక్క పెల్లి రాజనర్సింహారెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ కుకునూరు రాజనర్సు కిసాన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షులు దమ్మ శ్రీనివాస్, రెడ్డికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలక రాజు పెద్దూరు గణేష్ గౌడ్ గోపాల్ రెడ్డి అరటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రాములోరి తలంబ్రాల కరపత్రాలను ఆవిష్కరించిన డిఎం



**బోధన్, మార్చి 25 (జనంసాక్షి) :** శ్రీరామ నవమిని పురస్కరించుకొని బోధన్ డిపోలో రాములోరి తలంబ్రాల కరపత్రాలను మంగళవారం బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్, కార్గో ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల ఇన్చార్జి పాల్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎం విశ్వనాథం మాట్లాడుతూ, ఏప్రిల్ 7వ తేదీన శ్రీరామనవమినీ పురస్కరించుకొని భద్రాచలం రాములోరి తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఆర్టిసి కార్గో ద్వారా తలపెట్టామని తెలిపారు. 151 రూపాయలకు ఇంటి వద్దకే రాములోరి తలంబ్రాలను తీసుకువచ్చి అందజేస్తామని ఆయన తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్గో లాజిస్టిక్ ఇంచార్జ్ డీఎంఈ వీకే కిషోర్, బోధన్ ఆర్టీసీఉద్యోగులు,సిబ్బందిఉన్నారు.

# ప్రత్యేక అధికారి తనిఖీలు

- డ్రింకింగ్ వాటర్, అంగన్వాడి కేంద్రాలు

**గాంధారి,(జనంసాక్షి) :** గాంధారి మండలంలోని నాగ్లూర్, చద్మల్, చద్మల్ తండా,నేరల్ ,నేరల్ తండా బీర్మల్ తండా గ్రామ పంచాయతీలను గౌరవ జిల్లా పంచాయతీ అధికారి మండల ప్రత్యేక అధికారి మురళి తనిఖీ చేశారు. డ్రింకింగ్ వాటర్, నర్సరీ, అంగన్వాడీ కేంద్రం, కంపోస్ట్ షెడ్ మరియు శానిటేషన్ పనులను తనిఖీ చేయడం జరిగింది. పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఎంపిడిఓ రాజేశ్వర్, ఎంపిఓ లక్ష్మి, నారాయణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.



## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**తాడ్వాయి (జనంసాక్షి) :** తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామ శివారులో మంగళవారం రోజున వాహనాల తరికిని తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో పోలీసులు



వాహనాల తరంగిణి నిర్వహించారు వాహనదారులు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు సరైన పత్రాలు లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపిస్తే వాహనాలు సీజేస్తామని పేర్కొన్నారు 10 వాహనాల గాను జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## దైబజార్ వేలం నిర్వహిస్తున్న పంచాయతీ అధికారులు

**ముస్తాబాద్ మార్చ్ 25(జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో తైబజార్ వేలం మంగళవారము నిర్వహించారు ఈ వేలం పాటలో 8 మంది పోటాపోటీగా పాల్గొన్నారు ముస్తాబాద్ కు చెందిన గుండెలి రాములు ఐదు లక్షల 50.



వేల రూపాయలకు వేలంపాటతో దైబజార్ నిర్వహణను దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో ముస్తాబాద్ మూడు లక్షల 30 వేలకు రాగా ఈ సంవత్సరము ఐదు లక్షల 50 వేల రావడంతో ఆదాయము పెరిగిందని స్థానికులు తెలిపారు ఈ వేలం పాటలో ముసాబాద్ ,ప్రత్యేక అధికారి తాసిల్దార్ సురేష్ ఎంపీడీవో బీరయ్య ,కార్యదర్శి రమేష్ బిక్షపతి, రవి గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వరికి బోనస్ అందించాలి

- మహాజన సమావేశంలో రైతుల తీర్మానం

**బోధన్, మార్చి 25 (జనంసాక్షి) :** ప్రస్తుత కాలంలో రైతులకు వరికి బోనస్ అందించాలని రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మంగళవారం బోధన్ మండలం ఆమ్దాపూర్ సహకార సంఘం మహాజన సభ చైర్మన్ గిర్దవర్ గంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. రైతులకు వరికి బోనస్ అందించడంతో పాటు రైతు బంధు అందించాలని తీర్మానించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ, సహకార సంఘం పరిధిలోని రైతులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంఘం పరిధిలో కోట్లాది రూపాయలతో గోదాములను నిర్వహించడం జరిగిందన్నారు.అలాగే ఆమ్దాపూర్ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సీడ్స్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోగా కొంతమంది అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. అలాగే రైతులకు ఎరువుల కొనుగోలు ద్వారా సహకార సంఘంకు ఆదాయం లభిస్తుందని దీనిని మరింత విస్తృత పరుచడం జరుగుతుందని చైర్మన్ గంగారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి రాజేశ్వర్, సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## మంథనిలో విధుల బహిష్కరించిన న్యాయవాదులు

**మంథని, (జనంసాక్షి) :** హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్‌ను దారుణంగా హత్య చేసిన సంఘటనపై నిరసన తెలుపుతూ మంథనిలో న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపు మేరకు మంథనిలో న్యాయవాదులు అందరూ



కలిసి ఇజ్రాయిల్ మృతికి సంతాపం తెలుపుతూ విధులను బహిష్కరించామని తెలిపారు. న్యాయవాదులపై దాడులు జరగడంతో పాటు హత్యలకు పాల్పడుతున్నారని న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తూ మంథని న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘౌత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి, కోశాధికారి ఆంజనేయులు, న్యాయవాదులు శశికాంత్ కాచే, రమేష్ బాబు, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, శశిభూషణ్ కాచే, జంజర్ల శేఖర్, ఆర్ల నాగరాజు, సుభాష్, శ్రీనివాస్, వెంకటరామ్ రెడ్డి రాచర్ల రాజేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతంగా అందజేస్తాం

- లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట రాజారం




**మల్లాపూర్ ,మార్చి25 (జనంసాక్షి) :**రానున్న రోజుల్లో మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి సేవలను విస్తృతంగా అందజేస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తోట రాజారాం అన్నారు. మంగళవారం మండలంలోని సిరిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. మల్లాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా 2000కు పైగా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించామని గుర్తు చేశారు. గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజల సమిష్టి సహకారంతో మరిన్ని సేవలను అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఈ వార్షిక సంవత్సరం ఉత్తమ సేవలందించిన లయన్స్ క్లబ్ పిఎస్టి లను సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇక్కడ కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, మాజీ అధ్యక్షులు దేవ మల్లయ్య, రుద్ర రాంప్రసాద్, ఏనుగు రాంరెడ్డి, కనుక సంజీవ్, సభ్యులు తోట శ్రీనివాస్, క్యాతం సురేష్ రెడ్డి, మిట్టపల్లి మహేష్ రెడ్డి, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, దారిశెట్టి చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.